నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
శుక్రవారం 28 నవంబర్ 2025 7 పేజీలు
సూర్య 19వ వసంతంలోకి

### ఓటర్లు స్వేచ్ఛగా
# ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**- ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడి**



**సూర్య నిజామాబాద్, జిల్లా ప్రతినిధి**

గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మూడు విడతల్లో జరగనున్న పోలింగ్ లో ప్రతి ఓటరు పాలుపంచుకుని స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని నిజామాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. జిల్లాలో 31 మండలాల పరిధిలో 545 గ్రామ పంచాయతీలు, 5022 వార్డు స్థానాలకు మూడు దశలలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్ తో కలిసి కలెక్టర్ గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి వివరాలను వెల్లడించారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. మొదటి విడతలో బోధన్ డివిజన్ లోని 10 మండలాలైన బోధన్, చందూర్, కోటగిరి, మోస్రా, పోతంగల్, రెంజల్, రుద్రూర్, సాలూర, వర్ని, ఎడపల్లితో పాటు నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ లోని నవీపేట మండలం పరిధిలో గల 184 సర్పంచ్, 1642 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయని, గురువారం నుండి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని తెలిపారు. రెండవ విడతలో నిజామాబాద్ డివిజన్ లోని దర్పల్లి, డిచ్పల్లి, ఇంద ల్వాయి, మాక్లూర్, మోపాల్, నిజామాబాద్, (మిగతా 2లో)

### ఏసీబీ వలలో చిక్కిన
# అవినీతి చేప..

**- రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ మున్సిపల్ కమిషనర్**

**- 4,30,000 స్వాధీనం చేసుకున్న అధికారులు**

**- ఇంటి నెంబర్ కేటాయించేందుకు డబ్బుల డిమాండ్**

**సూర్య, ఆర్మూర్ ప్రతినిధి**

ఏసీబీ అధికారుల దాడులతో ఆర్మూర్ ప్రాంతం చర్చనీయాంశంగా మారింది. పంచాయతీరాజ్ శాఖ అధికారితో పాటు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్‌లు పట్టుబడిన విషయం మరువకముందే గురువారం మరో సంఘటన చోటుచేసుకుంది. అవినీతి నిరోధక శాఖ అధికారులు వేసిన వలలో మరో అవినీతి చేప చిక్కుకుంది. ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు తో పాటు డ్రైవర్ భూమేశ్వర్ ను ఏసీబీ అధికారులు గురువారం సాయంత్రం అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుండి సుమారు నాలుగు లక్షల 30 వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పట్టణంలోని యోగేశ్వర కాలనీలో అద్దెకు ఉంటున్న మున్సిపల్ కమిషనర్ ఇంటివద్ద లంచం డబ్బులు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా (మిగతా 2లో)



# ఉద్యమకారులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చాలి

**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

**సూర్య, బాన్సువాడరూరల్.**

2లో



### మాచారెడ్డి మండలంలో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన
# జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా మాచరెడ్డి మండలం సోమవార్ పేట్ గ్రామ పంచాయితి కార్యాలయంలో గురువారం నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్. గ్రామ పంచాయతి ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్‌ను అనుసరిస్తూ కామారెడ్డి జిల్లాలో తొలి విడత సర్పంచ్, వార్డు స్థానాలకు నోటిఫికేషన్‌లు (మిగతా 2లో)

### కేంద్ర నిధుల కోసమే
# సర్పంచ్ ఎన్నికలు..

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

బోధన్ పరిధిలోని రెండు ఆర్వోబీ పనులపై బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని ఎంపీ ధర్మపురి అరవింద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నగరంలో మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... పార్లమెంట్ ఎన్నికల ముందు మంజూరు అయిన రెండు ఆర్వోబి పనులు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో నత్తనడక కొనసాగుతున్నాయని మండిపడ్డారు. 6 గ్యారంటీల అమలు చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కాలేక, సుదర్శన్ రెడ్డితో అమలు అవుతాయా అని ప్రశ్నించారు. 6 గ్యారంటీలలో కేవలం మహిళలకు ఉచిత బస్సు మాత్రమే అమలు చేశారని అన్నారు. బోధన్ పరిధిలోని రెండు ఆర్వోబీ పనులు వేగంగా జరిగేలా చేయాలని డిమాండ్ చేశారు. మాధవనగర్, మామిడి పల్లి ఆర్వీబీ పనులకు రూ.13 కోట్లు విడుదల చేసినందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు పది రోజుల్లో మామిడిపల్లి ఆరబి పనులు పూర్తి చేయా లని కాంట్రాక్టర్ కు చెప్పినట్లు తెలిపారు. అదే విధంగా మాధవనగర్ ఆర్వోబీ పనుల పుంజుకు న్నాయని పేర్కొన్నారు. ఇక అర్సపల్లి ఆర్వీబీ కి చెందిన భూ సేకరణ త్వరగా పూర్తి (మిగతా 2లో)



# ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

సిరికొండతో పాటు ఆర్మూర్ రెవెన్యూ డివిజన్లోని జక్రాన్పల్లి మండలాల పరిధిలో గల 196 గ్రామ పంచాయతీలు, 1760 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని అన్నారు. మూడవ విడతలో ఆర్మూర్ డివిజన్ లోని ఆలూర్, ఆర్మూర్, బాల్కొండ, భీంగల్, డొంకేశ్వర్, కమ్మర్పల్లి, మెండోరా, మోర్తాడ్, ముప్కాల్, నందిపేట్, వేల్పూర్, ఏర్గట్ల మండలాల పరిధిలోని 165 గ్రామ పంచాయతీలు, 1620 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలింగ్ నిర్వహణ కోసం మూడు డివిజన్లలో మొత్తం 5053 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఇప్పటికే 28 మండలాలకు 5287 బ్యాలెట్ బాక్సులు పంపిణీ పూర్తి చేశామని, భీంగల్, డొంకేశ్వర్, నందిపేట మండలాలకు మొదటి విడత ఎన్నికలు ముగిసిన మీదట బ్యాలెట్ బాక్సులు పంపిస్తామని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన పోలింగ్ సామాగ్రి అన్ని ప్రాంతాలకు చేర్చేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఎన్నికల సిబ్బందికి ఇప్పటికే శిక్షణ పూర్తి చేశామని, మరోమారు పునఃశ్చరణ చేసుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. జిల్లాలో 3,96,778 మంది పురుష ఓటర్లు, 4,54,621 మంది మహిళా ఓటర్లు, ఇతర కేటగిరీలో 18 మంది మొత్తం 8,51,417 మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటు వేయాలని, ప్రజాస్వామ్య ప్రాధాన్యతను చాటిచెప్పాలని సూచించారు. పోలింగ్ శాతం పెంపొందించేందుకు ఇప్పటికే అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ప్రచార, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఓటరు సమాచార స్లిప్పులను బీ.ఎల్.ఓల నేతృత్వంలో సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ పోలింగ్ కు ముందు పంపిణీ చేస్తారని చెప్పారు. జిల్లాలో 102 జోన్లను ఏర్పాటు చేస్తూ 111 మంది జోనల్ అధికారులను నియమించామన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు భద్రత, ఇతర ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వెబ్ క్యాస్టింగ్ కు అవకాశం లేని పోలింగ్ సెంటర్లలో సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరుగుతుందని, 197 మంది మైక్రో అబ్జర్వర్లను నియమిస్తున్నామని అన్నారు. ఎన్నికలకు సంబంధించి ఏదైనా సమాచారం తెలుసుకునేందుకు, ఫిర్యాదు చేసేందుకు వీలుగా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘంచే నియమితులైన ఎన్నికల సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకులు కూడా జిల్లాకు చేరుకోవడం జరిగిందని, ఎన్నికల నిర్వహణ తీరును అబ్జర్వర్లు నిశితంగా పరిశీలన జరుపుతారని అన్నారు. ప్రలోభాలకు ఆస్కారం లేకుండా నిఘాను ముమ్మరం చేయించామని, ప్రతి మండలానికి ఎఫ్.ఎస్.టీ బృందాలతో పాటు, జిల్లాలో ఎస్.ఎస్.టీ నిఘా బృందాలను నియమించామని కలెక్టర్ తెలిపారు. ఎలాంటి ఉల్లంఘనలకు తావు లేకుండా ఎన్నికల నియమావళి పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. కాగా, ఏకగ్రీవ ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం నుండి మార్గదర్శకాలు రావాల్సి ఉందని, అయితే ఎవరు కూడా ఏకగ్రీవాల కోసం బలవంతపు విధానాలను అవలంభించరాదని కలెక్టర్ సూచించారు. అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేలా అన్ని వర్గాల వారు జిల్లా యంత్రాంగానికి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. విలేకరుల సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

# మాచారెడ్డి మండలంలో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

(మొదటి పేజీ తరువాయి)

జారీ చేసి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ రెవెన్యూ డివిజన్ పరిధిలోని 10 మండలాలైన కామారెడ్డి, బిక్నూర్, బీబీ పేట్, దోమకొండ, మాచారెడ్డి, పాల్వంచ, రాజంపేట్, రామారెడ్డి, సదాశివ నగర్, తాడ్వాయి మండలం పరిధిలోని సర్పంచ్ 167, వార్డు 1520 స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్, పోలింగ్ కేంద్రాలు 1533. ఈ సందర్భంగా మాచారెడ్డి మండల కేంద్రంలోని సోమవార్ పేట్ గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. నామపత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు, నోటీసు బోర్డుల పై నోటిఫికేషన్ పత్రాల ప్రదర్శనను పరిశీలించారు.ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా, పకడ్బందీగా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డుల పై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, పత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ, ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలున్నా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ సరళ, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## వరి కొయ్యల కాల్చివేతపై అవగాహన

**సూర్య నాగిరెడ్డిపేట్**

వరికొయ్యలను కాలిస్తే పర్యావరణ కాలుష్యం ఏర్పడడంతోపాటు పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు నశిస్తున్నాయని ఏవో సాయికిరణ్ అన్నారు. గురువారం మండలంలోని రామక్కపల్లి గ్రామంలో వరికొయ్యలు కాల్చడం వలన దుష్పరిణామాల గురించి రైతులకు ఆయన వివరించారు.ఈ సందర్భంగా ఏవో సాయికిరణ్ మాట్లాడుతూ...కొయ్యలను కాలిస్తే పర్యావరణ కాలుష్యం ఏర్పడడంతోపాటు పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు నశిస్తున్నాయని సారవంతమైన భూమి దెబ్బతింటున్నది. రైతులు చిన్నపాటి జాగ్రత్తలు తీసుకుంటే వరి కొయ్యల మిగులు అవశేషాలతో సిరులు సంపాదించవచ్చన్నారు.

**- కలియదున్నితేనే లాభం..**

పంట కోసిన వెంటనే వరి కొయ్యలను కాల్చకుండా పొలంలోనే కలియదున్నాలి. దీంతో కొయ్యలు మట్టితో కప్పబడి కుళ్లే ప్రక్రియ ప్రారంభమవుతుంది. తర్వాత సేంద్రియ ఎరువుగా మారుతుంది. వరి కొయ్యలను కలియదున్నడం, కుప్ప చేయడంతో నేలల్లో పగుళ్ళు రాకపోవడం, తేమ ఆవిరి కావడం తగ్గి భూమి కోతకు గురికాకుండా ఉంటుందని. కొయ్యలను కలియదున్ని వెంటనే కుళ్లిపోయేలా పొటాషియం చల్లితే సేంద్రియ ఎరువుగా ఉపయోగపడుతుంది. తదుపరి పంటకు పోషకాలు విపరీతంగా పెరుగుతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో సాయి కిరణ్,ఏఈవో దివ్య,రైతులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను జిల్లా ఎస్పీ ఆకస్మిక పరిశీలన

**- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల దృష్ట్యా రామారెడ్డి మండలంలోని రామారెడ్డి, పోసానిపేట్ గ్రామపంచాయతీలు మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని మాచారెడ్డి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన నామినేషన్, పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, గురువారం రోజున ఆకస్మికంగా పరిశీలించారు.పరిశీలన సందర్భంగా నామినేషన్ కేంద్రాల్లో విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందితో ఎస్పీ ప్రత్యేకంగా మాట్లాడి, ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా, శాంతియుతంగా జరుగేలా పనిచేయాలని పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛిత పరిస్థితులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు పారదర్శకమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రతి సిబ్బందిపైన ఉందని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీఈ సందర్భంగా మాట్లాడుతూ%' %ఎన్నికలలో శాంతిభద్రతలను కాపాడటంలో ఎలాంటి రాజీ ఉండదు. ఎన్నికల ప్రక్రియను భంగపరచాలని చూస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు." అని స్పష్టం చేశారు. జిల్లాలోని సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ప్రతి పోలింగ్ కేంద్రంలో పకడ్బందీ బందోబస్తు, పెట్రోలింగ్, క్విక్ రెస్పాన్స్ టీంలను సిద్ధంగా ఉంచినట్లు ఎస్పీ %శీ% తెలిపారు. అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, అనైతిక ప్రలోభాలు వంటి తప్పిదాలు ఎక్కడైనా గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ ఆకస్మిక పరిశీలనలో కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, సంబంధిత ఎస్సైలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో చిక్కిన అవినీతి చేప..

(మొదటి పేజీ తరువాయి)




పట్టుకున్నారు. ఒక వ్యక్తికి సంబంధించిన కొత్త ఇంటికి హౌస్ నెంబర్ కేటాయించడానికి డబ్బులు 50 వేలు డిమాండ్ చేయగా 20 వేలకు ఒప్పందం కుదిరింది.దీంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు చాకచక్యంగా వల పన్ని పట్టుకున్నారు. అనంతరం డ్రైవర్ బ్యాగ్ ను తనిఖీ చేయగా లెక్కల్లో చూపని నాలుగు లక్షల 30 వేల నగదు ను అధికారులు గుర్తించారు. మున్సిపల్ కమిషనర్ రాజు తో పాటు అతని డ్రైవర్ భూమేశ్వర్ ను అరెస్టు చేసి, స్వాధీనం చేసుకున్న డబ్బులను నాంపల్లిలోని ఏసిబి స్పెషల్ కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచినట్లు తెలిపింది.కాగా ఆర్మూర్ ప్రాంతంలో ఏసీబీ అధికారులు దాడులు చేస్తూ అవినీతికి పాల్పడ్డ అధికారులను అరెస్ట్ చేస్తున్నప్పటికీ ఎలాంటి ఫలితం లేకుండా పోయిందనే విమర్శలు ఉన్నాయి. ఆర్మూర్ లో విధులు నిర్వర్తించిన పంచాయతీరాజ్ శాఖ అధికారి శర్మ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వివేకానంద రెడ్డిలను ఏసీబీ అధికారులు పట్టుకున్న సందర్భాలు మరువకముందే మున్సిపల్ కమిషనర్ రాజు లంచం తీసుకుంటూ పట్టుబడడం చర్చనీయాంశంగా మారింది. ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు పలువురు వద్ద పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేసి తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గృహ నిర్మాణాల విషయంలో, కొత్త ఇళ్లకు హౌస్ నెంబర్ కేటాయింపులో అవినీతి అధికారుల సంఖ్య పెరుగుతూ ఉండడం గమనార్హం. లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారులకు తగిన రీతిలో శిక్షలు లేకపోవడం వల్లనే ఇలాంటి సాహసం చేస్తున్నారని బహటంగానే విమర్శిస్తున్నారు. ఏదేమైనాప్పటికీ అవినీతి అధికారుల అంతం చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఎంతైనా ఉంది.

# కేంద్ర నిధుల కోసమే సర్పంచ్ ఎన్నికలు..

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు ఫీజ్ రీయింబర్స్మెంట్ ఇవ్వలేని రాష్ట్ర ప్రభుత్వం,42 శాతం రిజర్వేషన్లు ఎలా ఇస్తుందని ఎద్దేవా చేశారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని 17శాతం మాత్రమే కేటాయించిందన్నారు. బీసీ రిజర్వేషన్లు కేవలం రాజకీయ డ్రామా మాత్రమే అని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నిధులు కోసమే ఈ సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తున్నారని తెలిపారు.మరి ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలకు ఎందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు.అలాగే స్థానిక ఎన్నికల్లో మహిళా ఓట్లకోసమే పావులా వడ్డీ పేరుతో ప్రభుత్వం డ్రామాలు చేస్తుందని ఆరోపించారు.గత 10 సంవత్సరాల నుంచి మహిళా గ్రూపులకు సుమారు రూ.630 కోట్ల పావులా వడ్డీలు చెల్లించడం లేదని ఆగ్రహించారు.స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి చివాట్లు పెడతారని ఎద్దేవా చేశారు.ఈ సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ,బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చాలి

**సూర్య బాన్సువాడరూరల్**

కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారు లకు 250 గజాల స్థలం ఇస్తానని చెప్పి మోసం చేస్తున్నారని, ఇచ్చి న మాటకు కట్టుబడి హామీలు నెరవేర్చాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. జాగృతి జనం బాటలో భాగంగా గురువారం బాన్సువాడ మండలం కొయ్యగుట్ట అమరవీరుల స్తూపం వద్ద ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం కొయ్యగుట్ట సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల సందర్శించి విద్యార్థినిలతో ముచ్చటించారు. ఉద్యమకారులకు పింఛన్,గుర్తింపు కార్డులు ఇచ్చేవరకు పోరాటం చేస్తామని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఇవ్వకపోతే మరో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు పెండింగ్ కాస్మెటిక్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల చందూర్ మైనార్టీ గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థి మృతి పట్ల ప్రభుత్వం పారదర్శకంగా విచారణ చేపట్టాలని కోరారు.



# ఉద్యమాల ఊపిరి.... వి ఎల్ నరసింహారెడ్డి.!

**సూర్య కామారెడ్డి టౌన్**

భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మరియు ప్రముఖ న్యాయవాది . వి . ఎల్ నరసింహారెడ్డి గారి కి రాష్ట్ర నలుమూలల నుండి కమ్యూనిస్టు యోధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తరలివచ్చి నివాళులు అర్పించిన అనంతరం, భౌతిక దేహం ముందు అనేకమంది వక్తలు మాట్లాడడం జరిగింది ఈ సభకు సబధ్యక్షులుగా. విజయరామరాజు గార పౌర హక్కుల సంఘ నాయకులు , భారత కమ్యూనిస్టు పార్టీ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ గారు మాట్లాడుతూ....ఆయన విద్యార్థి దశ నుండి కమ్యూనిజం భావాలు కలిగిన వాడని చదువుకున్న రోజుల్లో ఢిల్లీ యూనివర్సిటీలో ఏఐఎస్ఎఫ్ జెండా పైన ఎన్నికల్లో గెలిచి విద్యార్థుల సమస్యలపై అట్లాగే వారి సొంత ఊరు సిరికొండ నిజాంబాద్ జిల్లా అయిన పార్టీ నిర్మాణ కోసం కామారెడ్డికి రావడం జరిగిందని కామారెడ్డిలో అనేక పోరాటాలు హమాలీల సారా వ్యతిరేక ఉద్యమం. గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ గురించి మరియు కాలేజీ ఆస్తుల కోసం గోదావరి జలాల కోసం పాదయాత్రలు స్థానిక సమస్యల పైన నిరుపేదలకు ఇళ్ల స్థలాల కోసం రంగాచారి నగర్ బతుకమ్మ కుంట వాంబే కాలనీ ఇలా చెప్పుకుంటూ పోతే అనేక ఉద్యమాలు డిగ్రీ కళాశాల ఆస్తుల కోసం అనేక పోరాటాలు నిర్మించిన వ్యక్తిని ఆయన భౌతికంగా దూరంగా ఉన్న ఆయన ఉద్యమాలు సజీవంగా ఉన్నాయని అట్లాగే. ఆయనను నిరుపేద వాకిలని పిలవడం జరిగిందని అట్లాగే మున్సిపల్ కామారెడ్డిలో టెండర్ల విషయంలో అనేక దోపిడీలు




జరుగుతున్నాయని కాంట్రాక్టు వ్యవస్థను చేసిన చరిత్ర ఆయనదని కార్మిక సంఘాలను ప్రజాసంఘాలను ఇతర వామపక్ష ఉపాధ్యాయ సంఘాలను అడ్వకేట్ అనేక నిరుపేదల కోసం అట్లాగే తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు భారత కమ్యూనిస్టు పార్టీని తెలంగాణ తీర్మానం చేయాలని రాష్ట్ర నాయకత్వానికి జాతీయ నాయకత్వానికి కరుడుగట్టిన తెలంగాణ వాదిగా ముద్ర వేసుకున్న చరిత్ర నరసింహారెడ్డి గాని ఆమె అన్నారు. కార్మికులకు ఈత కార్మికులు అమాలి కార్మికులు మున్సిపల్ కార్మికులు ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు అంగన్వాడీలు ఆశాలు మధ్యాహ్న భోజన కార్మికులు సిమెంట్ హమాలీల కోసం నిరంతరం పోరాటం చేసిన చరిత్ర జిల్లాలో ఆయనదని 40 సంవత్సరాలుగా ఉద్యమాలకు తెలంగాణ ఉద్యమం కీలకపాత్ర వహించిన ఆయన మరణం తీరనిలోటని ఆమె అన్నారు అనంతరం ఆయన గురించి సిపిఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య గారు. అడ్వకేట్ కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నందర రమేష్ గారు. బహుజన ఐక్యవేదిక కన్వీనర్ సిద్ధిరములు గారు. తెలంగాణ టిటిఎఫ్ రాష్ట్ర నిర్మాణ బాధ్యులు తోట హనుమాన్లు ఆర్టీసీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ వీడి దాసుగారు బిఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ . సిద్ధ రాములు నరసింహారెడ్డి గారి గురించి మాట్లాడడం జరిగింది. పాల్గొన్నవారు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై ఓమయ్య గారు సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్ దశరథ్ సిపిఐ జిల్లా సాయి కార్యదర్శి బాలరాజ్ మరియు నిజాంబాద్ జిల్లా కార్యదర్శి సుధాకర్ గారు. తెలంగాణ రైతు సంఘం నాయకులు రాజిరెడ్డి ఈశ్వర్ దేవయ్య నాయకులు మల్లేష్ దేవయ్య రాజమణి ఈశ్వర్ సప్న సుధా మానస అనసూయ ఐ ఎఫ్ టు యు. రాష్ట్ర నాయకులు ఎస్ అనసూయ. వెంకటలక్ష్మి సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ గారు కార్మిక సంఘ నాయకులు లక్ష్మణ్ గారు రాజి లక్ష్మణ్ గారు రెడ్డి గారు ప్రభాకర్ గారు వై రాజు గారు ఏ రాజుగారు దీవెన గారు కృష్ణ సాయి ప్రముఖ న్యాయవాదులు వెంకటరామిరెడ్డి గారు ప్రముఖ న్యాయవాది లు వామపక్ష కమ్యూనిస్టు పార్టీ నాయకులు వామపక్ష విద్యార్థి సంఘాలు ప్రజాసంఘాలు కార్మిక సంఘాలు న్యాయవాదులు వేలాది మందితో ఇంటి నుండి లింగాపూర్ స్మశాన వాటిక వరకు అధిక సంఖ్యలో ఆయన అంత క్రియలో పాల్గొనడం జరిగింది నరసింహ రెడ్డి స్థానికంగా మరణించిన ఆయన ఆశయాలు కోసం పనిచేస్తామని నినాదాలతో ర్యాలీగా భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## 69వ స్కూల్ గేమ్స్ రాష్ట్ర వాలీబాల్ పోటీలకు తొర్లికొండ విద్యార్థి యు.వెంకట్

**సూర్య ఇందూర్**



ఈనెల 24న డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ నిజామాబాద్ లో జరిగిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ అండర్ -14 ఎంపికలో జడ్.పి.హెచ్.ఎస్ తొర్లికొండ విద్యార్థి యు. వెంకట్ పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచి ఈనెల 26 నుండి 28 వరకు పెద్దపల్లి జిల్లాలో జరిగే 69వ రాష్ట్ర స్కూల్ గేమ్స్ పోటీలలో పాల్గొంటున్నట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర వాలీబాల్ పోటీలలో పాల్గొంటున్న యు వెంకట్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు జక్రాన్ పల్లి మండల విద్యాధికారి మూడెడ్ల శ్రీనివాస్ అభినందించారు.అలాగే పాఠశాల ఉపాధ్యాయులు సాయిలు, రామకృష్ణ, గంగాధర్,డా నరసింహారావు, సునీత, మాలతి, కృష్ణ, పల్లె గంగాధర్, గౌతమి, వైయస్ శేఖర్ మరియు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## సోషల్ వర్క్ విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన

**సూర్య- బిక్కనూర్**




మండలంలోని స్థానిక బి టి ఎస్ చౌరస్తా వద్ద ఉన్న తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని సౌత్ క్యాంపస్ సోషల్ వర్క్ విభాగ విద్యార్థులు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రమాదేవి ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఏఎస్పీ చైతన్యరెడ్డి,షీ టీం సభ్యులు సౌజన్య,భూమయ్య లు మహిళలపై జరుగుతున్న మోసాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. షీ టీం అనేది మహిళల భద్రత కోసం రాష్ట్ర పోలీసులు ఏర్పాటుచేసిన విభాగమన్నారు.బాల్య వివాహాలను నివారించడానికి, ఈవ్ టీజింగ్ నివారించడానికి తమ బృందాలు సమూహాలుగా పనిచేస్తాయని తెలిపారు.బహిరంగ ప్రదేశాలలో రద్దీగా ఉండే ప్రదేశాలలో తమ సేవలు కొనసాగుతాయని తెలిపారు.అలాగే క్షేత్ర పర్యటనలో భాగంగా మరో విభాగం మానవ అక్రమ రవాణా వ్యతిరేక విభాగం,దాని విధులు గురించి పోలీస్ విభాగానికి చెందిన రాజేంద్ర కుమార్ వివరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రమాదేవి సోషల్ వర్క్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎన్నికల పర్యవేక్షణ అధికారి

**- అధికారి శ్యాం ప్రసాద్**

**సూర్య రెంజల్**



మండలంలో కొనసాగుతున్నటువంటి స్థానిక సర్పంచ్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను జిల్లా పర్యవేక్షణ అధికారి శ్యాం ప్రసాద్ పరిశీలించారు. గురువారం రెంజల్ మండలంలోని వీరన్న గుట్ట, రెంజల్ గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్నటువంటి నామినేషన్ ఎన్నికల ప్రక్రియను ఆయన పరిశీలించారు. స్థానిక సంస్థ ఎన్నికల సందర్భంగా ఎటువంటి పొరపాట్లు లేకుండా, నామినేషన్ వేసే అభ్యర్థుల కు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అధికా రులు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు మరియు నియమ నిబంధనల ప్రకారం నామినేషన్ల ప్రక్రియను కొనసాగించాలని ఆయన సూచించారు. ఆయన వెంట బోధన్ డిఎల్పిఓ నాగరాజు, ఎంపీడీవో కమలాకర్, పంచాయతీ కార్యదర్శి రాజేందర్రావు, ఎన్నికల అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం

**- అగ్రో చైర్మన్ భూమిపూజ**

**సూర్య బాన్సువాడరూరల్**



కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో చింతల్ నాగారం అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాసరెడ్డి సూచనలు మేరకు గురువారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలను తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ పరిశీలించారు.బాన్సువాడ మున్సిపాలిటీ పరిధి లోని చింతల్ నాగారం నుండి ఫిల్టర్ బెడ్ వరకు రూ.30 లక్షల వ్యయంతో చేపట్టనున్న మెటల్ రోడ్డుపనులకు బాలరాజ్ భూమి పూజ నిర్వహించారు. అనంతరం అమృత్ 2.0 పథకంలో భాగంగా పట్టణంలో జరుగు తున్న మంచినీ టి పైప్‌లైన్ విస్తరణ పనులను పరి శీలించి అధికారులతో వివరాలు తెలుసుకున్నా రు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ గంగాధర్,సొసైటీ చైర్మన్ కృష్ణరెడ్డి,జిల్లా యువజన అధ్యక్షు లు మధుసూదన్, దాసరి శ్రీను,మొహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నామినేషన్ కేంద్రం పరిశీలన

**సూర్య బోధన్**



బోధన్ మండలంలోని ఏరాజ్‌పల్లి గ్రామంలో ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని బోదన్ ఏసిపి శ్రీనివాస్ పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద బందోబస్తును ఆయన పరిశీలించారు. ఎటువంటి ఇబ్బం దులు ఉన్నా వెంటనే సమాచారం అందించాలని అధికారులకు సూచించారు. నామినేసన్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకుంటున్నారన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట రూరల్ సిఐ విజయ్ బాబు ఉన్నారు.

## సిద్ది రామేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులో ఉన్న దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా నాలుగు నెలలకుగాను భక్తులు సమర్పించిన కట్న కానుకలకు సంబం ధించి హుండీలను లెక్కించగా 7 లక్షల 22 వేల 503 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి పద్మ శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు తాటిపాముల లింబాద్రి, వైస్ చైర్మన్ అందే దయాకర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు

## పాఠశాలలను సందర్శించిన రాష్ట్రస్థాయి పరిశీలకుడు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని బస్వాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, మరియు పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం విద్యాశాఖ రాష్ట్రస్థాయి పరిశీలకుడు ఎల్లయ్య సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలని వివరించారు. ఆయన వెంట మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు వెంకటేశ్వర్లు, ప్రసూనాదేవి, సుజాత రాణి, సిఆర్పిలు, ఉపా ధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## 72వ సీనియర్ పురుషుల మహిళల కబడ్డీ ఎంపికలు

**సూర్య ఇందూర్**



సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ చాంపి యన్షిప్ త్వరలో కరీంనగర్ జిల్లాలో జరిగే టోర్నమెంట్ కు పురుషుల, మహిళల నిజాంబాద్ జిల్లా కబడ్డీ జట్లను ఎంపికలు ఈనెల తేదీ 30 ఆదివారం నాడు ఉదయం 10 గంటలకు సెలక్షన్స్ భూదేవి ఇండోర్ స్టేడియం ముప్కాల్ లో నిర్వహించబడును, అని నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.లింగయ్య,ప్రధాన కార్యదర్శి కే.గంగాధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు, ఆసక్తిగల క్రీడాకా రులు ఉదయం 10 గంటలకు తప్పనిసరి రిపోర్ట్ చేయాలి. గమనిక. ( (పురుషుల బరువు 85, కిలోలు) (బాలికల బరువు 75 కిలోలు లోపల మాత్రమే ఉండవలెను,) . తదుపరి వివరాలకు క్రింది నెంబర్ ను సంప్రదించగలరు.

9440355999.

9989814410.

## రెడ్డి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు అంతిరెడ్డి విజయపాల్ రెడ్డి అక్రమ అరెస్ట్

**సూర్య ఇందూర్**




రెడ్డి కార్పొరేషన్ కు నిధులు, పాలకవర్గం ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి వినతిపత్రం ఇవ్వడానికి వెల్తున్న నిజామాబాదు" రెడ్డి ఐక్యవేదిక " జిల్లా అధ్యక్షులు అంత రెడ్డి విజయపాల్ రెడ్డి ని అక్రమంగా అరెస్ట్ చేసి నిజామాబాద్ నాల్గవ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.

# జి.జి.కళాశాలలో కృత్రిమ మేధపై జాతీయ సదస్సు

**సూర్య ఇందూరు**

నిజామాబాద్ నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో గురువారం భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "కృత్రిమ మేధ యుగంలో విజ్ఞాన శాస్త్రాలకు ఉన్న అవకాశాలు– అవరోధాలు" అంశంపై ఏర్పాటు చేసిన జాతీయ సదస్సును తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొ.టి యాదగిరి రావు, కాకతీయ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సర్ ప్రొ. ఆర్.సాయన్న ప్రారంభించి, సదస్సు సావనీర్‌ను ఆవిష్కరించారు. ప్రొ.టి యాదగిరి రావు మాట్లాడుతూ.. మానవ మేధకు ఏఐ సహాయం చేసే పరికరం మాత్రమే అని,దానిని విచక్షణతో వాడుకోవాలి అన్నారు. ప్రొ. ఆర్.సాయన్న మాట్లాడుతూ... తక్కువ శ్రమతో,ఎక్కువ సమాచారాన్ని వేగంగా,తక్కువ సమయంలో ఏఐ విశ్లేషిస్తుందని, ప్రస్తుతం ఈ సేవలు ఖరీదైనవి కానీ సమీప భవిష్యత్తులో తక్కువ ఖర్చుతో అందరికీ అందుబాటులోకి




వస్తాయని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. కరుణా సాగర్ సదస్సుపై కీలక ఉపన్యాసం చేశారు. ముఖ్యవక్తులుగా ఐఐటి హైదరాబాద్ ప్రొ.సూర్య నారాయణఎన్ఐటి వరంగల్ ప్రొ.పి.శ్యామ్ తదితరలు పాల్గొన్నారని సదస్సు సమన్వయ కర్తలు డాక్టర్ పి.రామకృష్ణ, భరత్ రాజ్ తెలిపారు. కృత్రిమమేధ ప్రభావాలను తెలుసుకొని విజ్ఞాన శాస్త్రాలను మానవాళికి మరింత చేరువ చేయాలని,కృత్రిమ మేధ గురించి సమాజంలో పెరుగుతున్న వివిధ అపోహలను తొలగించి, కృత్రిమ మేధతో కూడిన విజ్ఞాన శాస్త్ర అభివృద్ధిలో అందరినీ భాగస్వామ్యం చేసేలా,ఆ దిశలో ఉన్న అవకాశాలను ఎదురవుతున్న సవాళ్లు తెలుసుకునే ప్రయత్నంగా వివిధ ఆచార్యులు, పరిశోధకులు విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు,పరిశోధకవిద్యార్థులు, సదస్సులో పాల్గొని పత్ర సమర్పణలు చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా:రంగరత్నం, ఐ.క్యూ.ఏ.సి.కో– ఆర్డినేటర్ డా:రాజేశ్, అకాడమిక్ కోఆర్డినేటర్ నాహీద బేగం,పి.ఆర్.ఓ. దండుస్వామి, ఎన్.సి.సి.అధికారి లెఫ్టినెంట్ డాక్టర్:ఎం. రామస్వామి,ఏ.ఓ. రామ్ కిషన్, సూపరిండెంట్ ఉదయభాస్కర్, అధ్యాపకులు జయప్రసాద్,వేణుగోపాల్,రంజిత,వినయ్ కుమార్,ముత్తెన్న, చంద్రశేఖర్, ఉమాకిరణ్, విజయ,పద్మ,రాము, వాణి,అస్రాయాస్మిన్, కార్యాలయ సిబ్బంది,ఉద్యోగులు విద్యార్థులు, ఎన్.సి.సి.క్యాడెట్లు పాల్గొన్నారు.

## స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాలలో ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ 56వ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య ఇందూరు**



నగరంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ వారి దివ్యాంగుల పాఠశాలలో ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ 56వ వార్షికోత్సవాన్ని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ... ఏరిస్ కంపెనీ 1969 సంవత్సరంలో ముంబైలో స్థాపించబడి ప్రస్తుతం 12 రాష్ట్రాల్లో పనిచేస్తుందని అదేవిధంగా నిజామాబాద్ లో కూడా పనిచేస్తున్నామని ఏరిస్ కంపెనీ వార్షికోత్సవ సందర్భంగా దేశవ్యాప్తంగా వృద్ధులకు, అనాధలకు మరియు దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుందని, అందులో భాగంగానే గురువారం స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాలలో దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, వయోజన మానసిక వికలాంగులకు వృత్తి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయటంలో తమ సహకారాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య,పందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్ పి. రాజేశ్వరి,ఎస్బిఐ బ్యాంక్ రిప్రజెంటేటివ్ చంద్రశేఖర్,సాయిలు ఏరీస్ కంపెనీ ఆఫీసర్, సురేష్ ఏరీస్ కంపెనీ డీలర్ మరియు వెంకటరెడ్డి ఆర్గానిక్ సేద్యం చేస్తున్న రైతు మానసిక వికలాంగులు,అంద విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. దివ్యాంగ బాలలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**-ఎంఈఓ షౌకత్ అలీ**

**సూర్య,లింగంపేట్**



విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈఓ షౌకత్ అలీ మధ్యాహ్న భోజన నిర్వహకులకు సూచించారు.ఆయన గురువారం లింగంపేట్ మండలంలోని మండల ప్రజా పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ మెంగారం,శెట్పల్లి మండల ప్రజాపరిషత్ స్కూల్లను సందర్శించి పరిశీలించారు.పాఠశాలలకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. ఎఫ్ఎల్ఎన్ మిడ్ లైన్ టెస్ట్ పరీక్ష అన్ని పాఠశాలలో పెట్టాలని తెలిపారు. విద్యార్థులు సాధించిన నైపుణ్యాలను ఆన్లైన్లో నమోదు చేయాలని పేర్కొన్నారు.ఫిబ్రవరిలో జరిగే నేషనల్ అచీవ్మెంట్ సర్వేకు తరగతి విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శెట్పల్లిలో జరుగుతున్న బయో సైన్స్ సబ్జెక్టు మీటింగ్ కి హాజరై ఉపాధ్యాయులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు.అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. వీరి వెంట ఉపాధ్యాయులు,సిఆర్పిలు పడమటి రాజు,సంఘ గౌడ్ ఉన్నారు.

## నామినేషన్ సెంటర్‌ను పరిశీలించిన సబ్ కలెక్టర్

**సూర్య బోధన్**



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో.. బోధన్ మండలంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో గురువారం పరిశీలించారు.పెంటాకుర్దు, సాలంపాడ్ క్లస్టర్లలో ఏర్పాటు చేసిన కేంద్రాలను సందర్శించారు. ఎన్నికల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. డాక్యుమెంట్లను సరిగ్గా పరిశీలించాలని, రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు.

## అయ్యప్ప అన్నప్రసాదానికి భారీ విరాళం

**- అన్నప్రసాద కార్యక్రమానికి 1,01,118/- రూపాయల విరాళం అందజేసిన టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలోని టిపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారి నివాసంలో, 36వ మండల పూజ మహోత్సవం అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప స్వాములు బిక్ష నిర్వహిస్తున్న సందర్భంగా మహా కుంభాభిషేక విశేష అన్న ప్రసాద ధాతగా టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారు అక్షరాల 1,01,118/- రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప కమిటీ అధ్యక్షులు, నస్కంటి శ్రీనివాస్, పేపర్ శ్రీనివాస్, మానస రాజేందర్, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు భూమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్,మామిళ్ల అంజయ్య, నిమ్మ విజయ్ రెడ్డి,పంపరి శ్రీనివాస్, జూలూరు సుధాకర్, సాయిబాబా, సలీం,గడ్డమీది మహేష్, మామిళ్ళ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 15 నామినేషన్ల దాఖలు

**సూర్య- బిక్కనూర్**



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా సర్పంచ్ స్థానాలకు జరుగుతున్న నామినేషన్ ప్రక్రియలు భాగంగా తొలి రోజు మండలంలో 15 సర్పంచ్ స్థానాలకు నామినేషన్లు దాఖలు అయినట్లు, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి చెప్పారు. బిక్కనూర్ సర్పంచ్ కు రెండు, పెద్ద మల్లారెడ్డి సర్పంచ్ పదవికి మూడు, తిప్పాపూర్ స్థానానికి రెండు, ర్యాగట్లపల్లి స్థానానికి రెండు, బస్వాపూర్, బాగిర్తిపల్లి,కాచాపూర్, ఇసన్నపల్లి, లక్ష్మీదేవినిపల్లి, రామేశ్వర్ పల్లి స్థానాలకు ఒక్కొక్కటి చొప్పున మొత్తం మండలంలో 15 నామినేషన్లు దాఖలు అయినట్లు, ఆరు వార్డు సభ్యులకు నామినేషన్లు దాఖలు అయినట్లు ఆయన చెప్పారు

## నెమలి సాయిబాబా దర్శించిన బిబి పాటిల్

**- నస్రుల్లాబాద్ మండలంలో ఘన స్వాగతం**

**సూర్య నస్రుల్లాబాద్**



కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలంలోని నెమలి గ్రామంలోనీ శ్రీ సాయి బాబా ఆలయాన్ని జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు బిబి పాటిల్ గురువారం దర్శించుకున్నారు. ఆలయ దర్శనం అనంతరం ఆయనకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల ప్రజలు ఘన సన్మానం నిర్వ హించారు.క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష పదవి స్వీకరించిన తర్వాత నస్రుల్లా బాద్ మండలానికి తొలిసారిగా వచ్చిన సందర్భంగా స్థానిక నాయకులు, అభిమాను లు,కార్యకర్తలు ఆయనకు పూలమాలలు వేసి స్వాగతం పలికా రు. కార్యక్రమంలో నస్రుల్లాబాద్ మండలంలోని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంకులో అగ్ని ప్రమాదం

**సూర్య ఇందూరు**




నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్‌లో ఉన్న తెలంగాణ గ్రామీణ రీజనల్ బ్యాంకులో మంగళవారం రాత్రి 11:30 గంటల సుమారు సమయంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఆకస్మికంగా మంటలు చెలరేగడంతో బ్యాంకులోని 25 కంప్యూటర్లు, 7 ఏసీలు,అనేక ముఖ్యమైన డాక్యుమెంట్లు పూర్తిగా దగ్ధమ య్యాయి.అగ్ని ప్రమాదం విషయం తెలిసిన వెంటనే ఫైర్ సర్వీస్ సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. బ్యాంకు మేనేజర్ రారణాసి రంజిత్ మాట్లాడుతూ ప్రమాదానికి గల కారణాలు పూర్తిగా తెలియాల్సి ఉందని తెలిపారు. సమాచారం అందుకున్న 3 టౌన్ ఎస్‌హెచ్ఓ హరిబాబు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదం సమయంలో అదృష్టవశాత్తూ ప్రాణనష్టం జరగలేదని పోలీసులు వెల్లడించారు.

## మండలంలో జోరుగా నామినేషన్ ప్రారంభం

**సూర్య రెంజల్**



మండలంలో జోరుగా నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో సర్పంచ్ అభ్యర్థులు భారీగానే నామినేషన్లను దాఖలు చేసేందుకు బారులు తీరినట్లు మండల ఎన్నికల పర్యవేక్షణ అధికారి ఎంఈఓ ఆంజనేయులు తెలిపారు. రెంజల్ మండలంలోని దండిగుట్ట గ్రామ సర్పంచ్ గా ధనుంజయ్ నామినేషన్ను దాఖలు చేశారు. కళ్యా పూర్ లో సర్పంచ్ స్థానానికి ముగ్గురు, నీలా నుండి ఇద్దరు, పేపర్ మిల్లు నుండి ఒకరు, తాడిబిలోలి నుండి ఒకరు, దూపలి నుండి ఒకరు, కూణే పల్లి నుండి ఒకరు సర్పంచ్ స్థానాలకు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల ఆర్వో అధికారులు తెలిపారు. అలాగే వివిధ గ్రామాల నుండి సుమారు 9 వార్డు సభ్యులకు నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు తెలిపారు. నామినేషన్ల ప్రక్రియను మండల తాహసిల్దార్ శ్రవణ్ కుమార్, మండల అభివృద్ధి అధికారి కమలాకర్, ఎస్సై చంద్రమోహన్ పర్యవేక్షణ చేపట్టారు. మండలంలోని ఐదు నామినేషన్ల సెంటర్ వద్ద ఎన్నికల సిబ్బందితోపాటు, పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

## వాహనాలను తనిఖీ చేపట్టిన ఫ్లయింగ్ స్కాట్ బృందం

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలోని నల్లమడుగు చౌరస్తాలో గురువారం ఫ్లయింగ్ స్కాట్ బృందం లీడర్ కిరణ్ వాహనాలను తనిఖీ చేపట్టారు. రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు డబ్బులు సరఫరా చేసి ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు డబ్బులు పంచుతారు. అలాంటివి జరగకుండా ఉండేందుకు ప్రభుత్వ ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్కాడ్ బృందం తనిఖీలు ముమ్మరం చేశారు.ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్కాట్ బృందం పాల్గొన్నారు.



# పోలీసుల పేరుతో బెదిరింపులకు పాల్పడ్డ నిందితుల అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు

**- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులని చెప్పి బెదిరించి, బలవంతంగా ఫిర్యాదిదారుల వద్ద నుండి రూ. 1,800 ఒక మొబైల్ ఫోను దోచుకున్న ఘటనలో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడింది. బుధవారం రోజున వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో సరంపల్లి ఎక్స్ రోడ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న తెల్ల రంగు హ్యుందాయ్ క్రెటా కారు ను పోలీసులు ఆపగా, డ్రైవర్ అయిన జింక భాస్కర్ పారిపోవడానికి యత్నించినప్పటికీ జింక భాస్కర్ ను,లక్ష్మణ్ లను పట్టుకోవడం జరిగింది.విచారణలో తేలింది, నిందితుడు జింక భాస్కర్ తన స్నేహితులు నవీన్ గౌడ్ లక్ష్మణ్ తో కలిసి, చిన్న మల్లారెడ్డి శివారు, ఎల్లమ్మ




దేవాలయం వద్ద ఒక వ్యక్తి నుండి రూ. 1,800 ఒక మొబైల్ ఫోన్లను పోలీసులని చెప్పి బెదిరించి, బలవంతంగా గుంజుకోవడం జరిగింది. నిందితులను అరెస్ట్ చేసి రిమాండు కు తరలించడం జరిగింది.

**నిందితుల వివరాలు:**

**A-1.** జింక భాస్కర్,**వృత్తి:** డ్రైవర్, **నివాసం:** రాజంపేట గ్రామానికి చెందిన వాడు కాగా

**A-2.** గుర్రాల లక్ష్మణ్, **వృత్తి:** ఎలక్ట్రిషియన్, **నివాసం:** రాజంపేట గ్రామానికి చెందిన వాడు గ్రామానికి చెందినవాడు

**A-3.** రంగా నవీన్ గౌడ్, **నివాసం:** రాజంపేట గ్రామంని కి చెందినవాడు ఇతడు ఇతడుపరారీలో వున్నాడు, త్వరలో పట్టుకోబడును.

**స్వాధీనం చేసుకున్న వస్తువులు:** మొబైల్ ఫోను, కారు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల భద్రతకు అప్రమత్తంగా ఉంది. ఎలాంటి అక్రమాలు, బెదిరింపులు, దోపిడీలు జరిగినా వెంటనే పోలీసులకు తెలియజేయండి. మీ సహాయం, పోలీసుల సహకారం ద్వారా మన సమాజాన్ని సురక్షితంగా, నేరాల నుండి దూరంగా ఉంచగలమని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.

# పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ" 25 వేలు తక్షణమే అందించాలి

**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్**

**సూర్య, నాగిరెడ్డిపేట్**

నాగిరెడ్డిపేట్ మండలంలోని వివిధ గ్రామాలలో మంజీరా నది నీటితో వేలాది ఎకరాలలో పంటలు ముంపుకు గురై పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే ఎకరాకు 25 వేల రూపాయలు అందించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆమే గురువారం చేపట్టిన జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా నాగిరెడ్డి పేట మండల కేంద్రం సమీపంలోని బంజారా తండా వద్ద ఏర్పాటుచేసిన రైతుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలంలో సుమారు 17 గ్రామాల్లో భారీ వర్షాలతో మంజీరా నీటిలో వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగిగాయని, రైతులు పంటల సాగు కోసం పెట్టిన పెట్టుబడి సైతం నష్టపోయారని ప్రభుత్వం ఇప్పటివరకు వారిని ఆదుకోలేదని, వెంటనే పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని ఆమె డిమాండ్ చేశారు.



ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల పెన్షన్లను 2 వేల రూపాయలనుంచి 4 వేలకు పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పటి వరకు పెంచలేదని, వెంటనే పెన్షన్లను 4 వేల రూపాయలు పెంచాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే 18 సంవత్సరాలు దాటిన ఆడపడుచులందరికి 2500 రూపాయలను అందించాలన్నారు. ఇందిరమ్మ చీరలు అందరికీ ఇవ్వడం లేదని కేవలం డ్వాక్రా గ్రూపులో ఉన్న మహిళలకు మాత్రమే అందిస్తున్నారని, చీరలను మహిళలందరికి అందజేయాలని ఆమె కోరారు. అలాగే ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు విడతల వారీగా కాకుండా ఒకేసారి మొత్తం డబ్బులు లబ్ధిదారులకు అందజేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని మాల్తుమ్మెద సీడ్ ఫామ్ లో సీడ్ రీసెర్చ్ సెంటర్ ను ఏర్పాటు కోసం ప్రయత్నం చేస్తానన్నారు. అలాగే జుక్కల్ ప్రాంత పత్తి రైతులు ఆ ప్రాంతంలో ప్రతి బాగా పండిస్తున్నామని జిన్నింగ్ మిల్లు కావాలని ఆ ప్రాంత రైతులు కోరారని ప్రభుత్వం ఏర్పాటు కోసం చొరవ చూపాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాగృతి అధ్యక్షుడు సంపత్ గౌడ్, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి బాజ లలిత, మండల జాగృతి మైనారిటీ అధ్యక్షుడు మొహమ్మద్ జాకీర్, మండల బిసి జాగృతి అధ్యక్షుడు సిద్ధిరాములు, మండల యూత్ జాగృతి అధ్యక్షుడు బోయిని చరణ్, మండల ఎస్సీ జాగృతి అధ్యక్షులు ఎల్లమొల్ల శ్రీను, మండల మహిళా జాగృతి అధ్యక్షురాలు మ్యాకల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన బాలికలకు బహుమతులు అందజేసిన మండల విద్యాధికారి రాజులు

**సూర్య ఎల్లారెడ్డి**



జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డి లో గురు వారం మండల స్థాయి లో ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. మండలంలోని అన్ని జిల్లా పరిషత్, గర్ల్స్ హై స్కూల్ లో చదివే విద్యార్థిని విద్యార్థులతో పాటు, మోడల్ స్కూల్,కస్తూరిబా గాంధీ స్కూల్లో చదివే 6 నుండి 8 తరగతి విభాగం, తో పాటు 9 ,10 తరగతి విభాగంలో రాత పరీక్ష ఉపన్యాస పోటీలు నిర్వహించారు. మండల .సీనియర్ విభాగం రాత పరీక్షలో అంశరా మెహరీన్ గర్ల్స్ హైస్కూల్,జూనియర్ విభాగంలో రాత పరీక్షలో శ్రీనిధి ఉపన్యాస పోటీలు సీనియర్ విభాగంలో అంశరా మెహ్రీన్, సంహిత ప్రథమ స్థానం,జూనియర్ విభాగంలో వైష్ణవి,చైత్ర లు ద్వితీయ స్థానం పొందారు. వీరు జిల్లా స్థాయిలో జరిగే కంపిటిషన్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలియజేశారువిజేతలకు మండల విద్యాధికారి లింగాపురం రాజులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు , ఈ కార్యక్రమాన్ని ఇంగ్లీష్ ఫోరం ఎల్లారెడ్డి మండల శాఖ బాధ్యులు పరిష వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు . ఎల్లారెడ్డి మండల ,ఉపాధ్యాయులు రామకృష్ణ, రమేష్, విఠల్, మాన్య,సృజన్, ప్రభాకర్,మాధవి,వనజ, అనిత తదితరు లు పాల్గొన్నారు.సీనియర్ విభాగం రాత పరీక్షలో అంశరా మెహ రీన్ గర్ల్స్ హైస్కూల్,జూనియర్ విభాగంలో రాత పరీక్షలో శ్రీనిధి ఉపన్యాస పోటీలు సీనియర్ విభాగంలో అంశరా మెహ్రీన్, సంహిత ప్రథమ స్థానం,జూనియర్ విభాగంలో వైష్ణవి,చైత్ర లు ద్వితీయ స్థానం పొందారు.వీరు జిల్లా స్థాయిలో జరిగే కంపిటిషన్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలియజేశారు

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గురువారం పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఆధ్వర్యంలో చేరినట్లు లింగంపేట్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దివిటి రమేష్ తెలిపారు.పోల్కంపేట్ గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు కందుకూరి రవీందర్ గౌడ్,నిజ్జన రామలింగం,కర్రే నాగరాజు,బాసు పోచయ్య, నిమ్మతోట సత్తయ్యలు బిఆర్ఎస్ పార్టీలో చేరడంతో వారికి ఎమ్మెల్యే సురేందర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సురేందర్ మాట్లాడుతూ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదని మళ్ళీ కేసిఆరే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు విట్టల్,యూత్ అధ్యక్షుడు నరేష్ గౌడ్,సీనియర్ నాయకులు సబ్బిడీ అనిల్,పిర్యా,తలారి వెంకటి పాల్గన్నారు.

# ఎన్నికల నామినేషన్ కేంద్రం పరిశీలన

**సూర్య బోధన్**

బోధన్ మండలంలోని ఏరాజ్‌పల్లి గ్రామంలో ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని బోధన్ ఏసిపి శ్రీనివాస్ పరిశీలించారు. నామినేషన్ కేంద్రా ల వద్ద బందోబస్తును ఆయన పరిశీలించారు. ఎటువంటి ఇబ్బం దులు ఉన్నా వెంటనే సమాచారం అందించాలని అధికారులకు సూచించారు.

# కాంగ్రెసులో వీడని ఉత్కంఠ

**సూర్య- బిక్కనూర్**



సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా బిక్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ స్థానానికి అధికార కాంగ్రెస్ పార్టీ నుండి పెద్ద ఎత్తున ఆశావాహులు ఉండడంతో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గ్రామపంచాయతీ స్థానం జనరల్ మహిళకు రిజర్వేషన్ కావడంతో పోటీ తీవ్రంగా ఉంది. గురువారం నామినేషన్ల దాఖలు మొదటి రోజు పూర్తయినా కూడా అభ్యర్థి విషయం తేలలేదు.. పోటీలో చాలామంది ఉన్న ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ ఎంపీపీ బాల్యాల రేఖ సుదర్శన్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి సతీమణి సరిత, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ సతీమణి శ్రీరామ్ మణిదీపిక ల మధ్య పోటీ నెలకొనడంతో శుక్రవారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పేరు ప్రకటించే అవకాశం ఉంది. కాగా కాంగ్రెస్ పార్టీ 42% బీసీలకు పార్టీ పరంగా ఇస్తానని చెప్పడంతో మాజీ ఎంపీపీ రేఖ సుదర్శన్ గంపెడాశలు పెట్టుకున్నారు. అలాగే మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి సతీమణి సరిత కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాడు. అలాగే యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ సతీమణి శ్రీరామ్ మణిదీపిక గ్రాడ్యుయేట్ అయినందున తనకే అవకాశం కల్పిస్తారని ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# బడి బయటి పిల్లలను గుర్తించిన సిఆర్పిలు

**సూర్య, నాగిరెడ్డిపేట్**



బడి బయట విద్యార్థుల సర్వేలో భాగంగా మెల్లకుంట తాండ గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం ఇద్దరు బడి బయట పిల్లలను గుర్తించినట్లు మండల విద్యా వనరుల కేంద్రం క్లస్టర్ రిసోర్స్ పర్సన్ సిహెచ్. రాజయ్య తెలిపారు. బడి బయటి పిల్లల సర్వేలో భాగంగా 6 నుండి 14 సంవత్సరాలలోపు విద్యార్థులు, 15 నుండి19 సంవత్సరాల లోపు విద్యార్థులను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించడం జరిగిందన్నారు. అలాగే వారిని ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ లో అడ్మిషన్ పొందడానికి ప్రోత్సహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లు రాజయ్య, కృష్ణ స్వామి విద్యార్థులు ఉన్నారు.

# నామినేషన్ల తొలి రోజు ఉత్సాహం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలతో నామినేషన్ల స్వీకరణ గురువారం ప్రారంభమైంది. మొదటి రోజునే గ్రామాల్లో మంచి స్పందన కనిపించిందని ఎంపీడీవో బాలకృష్ణ తెలిపారు. గుండారం గ్రామంలో సర్పంచ్ పదవికి 3 నామినేషన్లు, వార్డు సభ్యునిగా 1 నామినేషన్ దాఖలైంది. పొందర్తి గ్రామంలో సర్పంచ్‌కు 1, వార్డు స్థానాలకు 2 నామినేషన్లు స్వీకరించారు. రాజంపేట గ్రామంలో సర్పంచ్‌కు 1, వార్డు సభ్యులకు 2 నామినేషన్లు వచ్చాయి. శేర్ శంకర్ తండాలో వార్డు సభ్యునిగా 3 మంది నామినేషన్ దాఖలు చేయగా, తలమడ్ల గ్రామంలో సర్పంచ్ పదవికి 4 నామినేషన్లు స్వీకరించినట్లు తెలిపారు.మొత్తం మొదటి రోజున 9 సర్పంచ్, 9 వార్డు సభ్యుల నామినేషన్లు దాఖలైనట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.

# విద్యార్థుల్లో గణిత సామర్థ్యం పెంచాలి

**-కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శోభారాణి**

**సూర్య,లింగంపేట్**



విద్యార్థుల్లో గణిత సామర్థ్యం పెంచాల ని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శోభారాణి గణిత ఉపాధ్యాయులకు సూచించారు. లింగంపేట్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశా లలో నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశానికి ఆమె హాజరైనారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ఉపయోగపడేలా గణిత ల్యాబ్, గణిత ప్రయోగ దీపికలతో గణితం పట్ల భయాన్ని తొలగించాలన్నారు.గణితాన్ని సులభంగా నేర్చుకోవడానికి బోధన పద్ధతులు గురించి సబ్జెక్టు ఆర్ పిలు ఉపాధ్యాయులకు వివరించారు .ఉపాధ్యాయులకు కొన్ని టిఎల్ఎం తయారుచేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్పిలు సాయిలు,వేణు కుమార్, సత్యనారాయణ, ఉపాధ్యా యులు ప్రేమ్ సాగర్, వీరేంద్ర,నటరాజ్,శశికాంత్,సందీప్,వివిధ పాఠశాల గంట ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి**

గ్రామ పంచాయతి ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ నిజామాబాద్ జిల్లాలో తొలి విడత సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్ లు జారీ చేసి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. బోధన్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని 10 మండలాలైన బోధన్, చందూర్, కోటగిరి, మోస్రా, పోతంగల్, రెంజల్, రుద్రూర్, సాలూర, వర్ని, ఎడపల్లితో పాటు నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ లోని నవీపేట మండలం పరిధిలోని 184 సర్పంచ్, 1642 వార్డు స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో నవీపేట మండలం అభంగపట్నం, రెంజల్ మండలం వీరన్నగుట్ట, ఎడపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్



కృష్ణారెడ్డి గురువారం ఆకస్మికంగా సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. నామపత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధి ంచిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాల న్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధి ంచి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారుల ను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాచారెడ్డి మండలం, సోమవారం పేట్ గ్రామ పంచాయితీ పరిధి లోని నెమలి గుట్ట తాండాలో వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రంలో వరి స్వీకరణ విధానం, తూకాల యంత్రాలు, నిల్వ సౌకర్యాలు, రైతులకు అందిస్తున్న సేవలు, బిల్లుల జారీ , లోడింగ్ వంటి అంశాలను సమీక్షించారు. కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు.రైతుల సమస్యలను కలెక్టర్ నేరుగా తెలుసుకొని, వెంటనే పరిష్కారం కోసం సంబంధిత శాఖాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వరి కొనుగోలు కేంద్రాల పనితీ రుపై నిరంతరంగా పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. తనిఖీలో గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సురేందర్, సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్లు, డీఎమ్ శ్రీకాంత్, తహసిల్దార్ సరళ, ఎంపీడీవో శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతులకు అందుబాటులో ఉన్న సిసిఐ సెంటర్లలో పత్తి అమ్ముకో నే అవకాశం

**- జిల్లా కలెక్టర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



పత్తి రైతుల సౌకర్యార్థం, మద్నూర్ సీసీఐ సెంటర్‌కు దూరంగా ఉన్న మండలాల రైతులకు సమీపంలోని ఇతర నాలుగు సీసీఐ సెంటర్‌లలో పత్తి అమ్ముకునే వెసులుబాటు కల్పించబడిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మాట్లాడుతూ రైతులు తమకు దగ్గరగా ఉన్న వేములవాడ, దౌలతాబాద్, సిద్ధిపేటతోగుట్ట సీసీఐ సెంటర్‌లలో పత్తిని అమ్ముకోవచ్చునని, స్లాట్ బుకింగ్‌లో ఈ సెంటర్‌లు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయన్నారు.రైతులు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అలాగే, ప్రతి ఎకరాకు 7 క్వింటాళ్ల కంటే ఎక్కువ దిగుబడి వచ్చిన రైతులు, తమ AEO (వ్యవసాయ విస్తరణ అధికారి) వద్దకు వెళ్లి అదనపు దిగుబడిని ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని సూచించారు.ఈ నమోదు పూర్త యిన తర్వాత, సంబంధిత రైతులకు సీసీఐ కేంద్రాల్లో నేరుగా పత్తి అమ్ముకునే అనుమతి లభిస్తుందన్నారు.

## పిడిఎస్ బియ్యం వేలంపాట నిర్వహించిన తాసిల్దార్ ప్రేమ్ కుమార్

**- దక్కించుకున్న నీల సిద్ధిరాములు**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల పరిధిలో సివిల్ సప్లై అధికారులు ఇటీవల నిర్వహించిన దాడులలో పట్టుబడిన పిడిఎస్ బియ్యానికి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తహసిల్దార్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం నాడు తహసిల్ కార్యాలయం ఆవరణలో వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాట నిబంధనల ప్రకారం 5000 రూపాయల డిపాజిట్ పెట్టి నాగం సందీప్, నీల సిద్ధిరాములు, పూజారి లక్ష్మీనారాయణ పోటాపోటీగాపాల్గొన్నారు.వీరిలో నీల సిద్ధిరాములు కిలోకి 17 రూపాయల అత్యధిక వేలం వేసి 13 క్వింటాళ్ల బియ్యాన్ని దక్కించుకున్నారు. ఈ వేలం పాట ద్వారా 22,100 రూపాయలు ఆదాయం వచ్చిందని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమ ంలో డిటి శ్రీనివాస్ తహసీల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నెల చివరి వరకు వరి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను ఈ నెల చివరి లోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తన ఛాంబర్ లో వరి కొనుగోలు ప్రక్రియ పై ఐకేపీ, సివిల్ సప్లై, ఫాక్స్, తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా, కొనుగోలు కేంద్రాల్లో తక్షణమే వరి స్వీకర ణ, తూకాలు, రవాణా తదితర చర్యలు వేగవంతం చేయాలని అధికా రులకు సూచించారు.ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద తగిన సంచులు, వాహ నాలు, సిబ్బంది అందుబాటులో ఉండేలా వెంటనే చర్యలు తీసుకో వాలని కలెక్టర్ ఆదేశించారు. రైతుల వరి మొత్తం పూర్తిగా కొనుగోలు అయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు.ఈ సంద ర్భంగా ఇప్పటి వరకు సెంటర్ల వారిగా మొత్తం కొనుగోలు ఎంత జరిగింది ఇంకా ఎంత కొనుగోలు జరగాల్సి ఉంది, ట్యాబ్ ఎంట్రీలు , పేమెంట్, తదితర వాటి పై ఆరా తీసి ఈ నెల చివరి నాటికి అన్ని కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ విక్టర్, DRDO, సివిల్ సప్లై, ఫాక్స్, అధికారులు, పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన పోలీస్ కమిషనర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



రెండవ సాధారణ గ్రామ పంచా యతీ ఎన్నికలు 2025 లో భాగం గా మొదటి విడత గ్రామ పంచా యతీ ఎన్నికల నామినేషన్ లను నేడు నవీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బినోల గ్రామ పంచా యతీ లో ఏర్పాటు చేసిన నామి నేషన్ స్వీకరణ కేంద్రం ను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ నామి నేషన్ స్వీకరణ కేంద్రం ను పరిశీలించి , నామినే షన్ ప్రక్రియను గురించి తెలుసుకొని , పోలీస్ సిబ్బంది కి నామినేషన్ సెంటర్ దగ్గరలో 100మీ.ల లోపు నిషేధిత ఉత్తర్వులు అమలులో ఉంటా యని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో నవీపేట్ ఎస్సైలు తిరుపతి యాదగిరి గౌడ్ , ప్రొసీడింగ్ ఆఫీసర్ కె. అనిత,సిబ్బంది పాల్గొన్నారు.

## సోమార్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి 22**



కామారెడ్డి జిల్లాలోని మాచారెడ్డి మండలం సోమార్పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రోజున జిల్లా కలెక్టర్ అసిస్ సంఘం ఆకస్మికంగా సందర్శించితనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ అందించిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్.మాచారెడ్డి మండలం సోమవార్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణంలో పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్ ఆవరణలో ఎక్కడా చెత్త కనిపించకు ండా శుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు.తరువాత పదవ తరగతి క్లాస్‌రూమ్ కి వెళ్లి విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. విద్యార్థులతో పరస్పర సంభాషణ జరిపిన కలెక్టర్ పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెరగాలంటే ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకోవాలని, టీచర్లు అందిస్తున్న మార్గదర్శకాలను పూర్తిగా వినియోగించుకోవాలని ప్రోత్సహించారు.విద్యార్థుల విద్యాభ్యాసాన్ని మరింత మెరుగుపరచడానికి వారికి నోట్‌బుక్స్ ను స్వయంగా విద్యార్థులకు అందించి,పట్టుదలతో చదివి మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు.తదుపరి విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడిన కలెక్టర్ తమకు ఇష్టమైన సబ్జెక్ట్ ఏమిటి? ఎందుకు ఇష్టం అని అడిగి, విద్యార్థులు చెప్పిన విషయాలను ఆసక్తిగా విన్నారు. ఆ సబ్జెక్ట్ గురించి విద్యార్థుల మాటల్లో వచ్చిన వివరాలను విని ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల అధ్యయన ఆసక్తిని అభినందించి ప్రతీ విద్యార్థికి నోట్‌బుక్స్ ను స్వయంగా అందజేశారు.మెనూ ప్రకారం భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలను పకడ్బందీగా నిర్వహించాలని, ఫలితాలు మెరుగుపడేల కృషి చేయాలని తెలిపారు.తనిఖీలో విద్యాశాఖ అధికారి రాజు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , తహసిల్దార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి వైశ్య అధ్యక్షుడు సిద్ధి శ్రీధర్ గుప్తను సన్మానించిన వాసవి కాలనీవాసులు..!

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండల వైశ్య అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రముఖ వ్యాపారవేత్త సిద్ధి శ్రీధర్ గుప్తా.ను గురువారం వాసవి కాలనీ కి చెందిన వైశ్య యువకులు పెద్ద ఎత్తున పూలమాలలు వేసి శాలువా తో ఘనంగా సన్మానం చేశారు, ఈ సందర్భంగా నూతన వైశ్య అధ్యక్షుడిగా ఎన్నికైన సిద్ధి శ్రీధర్ గుప్తా మాట్లాడుతూ వైశ్యుల అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తానని చెప్పారు వైశ్యులు కు అన్ని రకాలుగా తన అండదండలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు, తనకు సన్మానించిన వైశ్య కాలనీవాసులకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ సన్మాన కార్యక్రమం.లో వైశ్య యువత మోత్కూరి ప్రభాకర్ గుప్తా, కేరళ సాయి ప్రసాద్ గుప్తా, పార్థసారధి గుప్తా, రాచకొండ హరిబాబు,తో పాటు వైశ్య అధ్యక్షుడి మిత్రులు పాల్గొన్నారు

# ఎన్నికలు నిష్పాక్షపాతంగా నిర్వహణ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ పోలీస్ బాధ్యత

**- సెట్ కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసిన...పోలీస్ కమీషనర్**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిర్వహణా ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించేందుకు పి. సాయి చైతన్య, జిల్లా పోలీస్ కార్యాలయం నుండి జిల్లా పోలీస్ అధికారులు , ఎస్ హెచ్ ఓ లతో సెట్ కాన్ఫరెన్స్ లో పాల్గొని, ఎన్నికల భద్రత , శాంతి భద్రతా చర్యలు , పర్యవేక్షణకు సంబంధించిన సూచనలు , సలహాలు పోలీస్ కమీషనర్ అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అప్రమత్తతతో విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని , ఎన్నికలలో ఓటర్లను ప్రభావితం చేయడానికి అక్రమంగా డబ్బు , మద్యం లేదా ఇతర పదార్థాలు రాకుండా చెక్‌పోస్టుల వద్ద ఇతర శాఖల సమన్వయంతో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విజిబుల్ పోలిసింగ్ , నాకబందీలు , ఆకస్మిక తనిఖీలు నిరంతరం జరగాలని తెలిపారు. ఎస్.హెచ్.ఓలు , వీ.పీ.వోలు ప్రతి గ్రామాన్ని సందర్శించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించడంతో పాటు గ్రామాల్లో పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాలని అన్నారు. సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు, ఇతరుల భావోద్వేగాలను దెబ్బతీసే విధమైన చర్యలపై ప్రత్యేక నిఘా ఉంచాలని పేర్కొన్నారు. ప్రతీ సిబ్బంది ముందస్తు సమాచారం సేకరించాలని, అట్టి సమాచారం ఎప్పటి కప్పుడు తమ పై అధికారులకు తెలియజేయని అన్నారు. లాడ్జీలు, గెస్ట్ హౌసులు , కమ్యూనిటీ హాలులు , ఫంక్షన్ హాలుల్లో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ, అనుమానితుల కదలికలను పర్యవేక్షించాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన అంశాల్లో, రాజకీయ కార్యకలాపాల్లో పోలీస్ సిబ్బంది ఎలాంటి ప్రమేయం ఉండకూడదని హెచ్చరించారు. విధుల్లో నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘన చోటుచేసుకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో వివాదాస్పద కేసుల్లో, అలాగే



ఇతర కేసుల్లో నమోదైన రౌడీషీటర్లను బైండోవర్ చేసి వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. నేటి నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ ప్రక్రియ సందర్భంగా నామినేషన్ కేంద్రాల వద్ద పకడ్బందీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నామినేషన్ సమయంలో అనవసర గుమికూడేలా అనుమతించకూడదని, వాహనాలు మరియు అనుచరుల సంఖ్య నియమాల పరిధిలో ఉండేలా చూసుకోవాలని , కేంద్రం లోపల మరియు బయట సీసీటీవీ పర్యవేక్షణ తప్పనిసరి చేయాలని స్పష్టం చేశారు. అభ్యర్థుల మధ్య ఘర్షణలు, వాగ్వాదాలు రాకుండా పోలీసులు ముందుగానే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సెట్ కాన్ఫరెన్స్‌లో పోలీస్ కమీషనర్ గారితో పాటు అదనపు డి. సి. పి బస్వా రెడ్డి , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, డీసీఆర్‌బీ ఇన్స్పెక్టర్ రమేష్ , ఎలక్షన్స్ సెల్ ఇన్స్పెక్టర్ వీరయ్య , ఐటీ కోర్ సిబ్బంది, సెట్ కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# చెక్ పోస్ట్ ల వద్ద 24/7 అప్రమత్తంగా .. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖి చేయాలి...

**- నర్సింగాపూర్ చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ..**

**- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే..**

**సూర్య బోయినపల్లి..**

బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సింగపూర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ చేసి చెక్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఎలాంటి మద్యం,డబ్బు సరఫరా కాకుండా జిల్లాలో సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పటిష్ట నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.చెక్ పోస్ట్ ల వద్ద విధులలో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ జిల్లాలోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ మద్యం,డబ్బు రవాణా అడ్డుకట్ట వేయాలని చేయాలని ఆదేశించారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున తప్పనిసరిగా ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని,తనిఖీల్లో సరైన ఆధారాలు లేకుండా 50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకువెళ్లినట్లయితే సీజ్ చేయాలని,అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు,వ్యాపారం,పెళ్లిళ్లు,ఇతర అవసరాలకు డబ్బులను తీసుకెళ్తున్న వారు సరైన పత్రాలతో డబ్బులు తీసుకెళ్లాలని సూచించారు.నగదుకు సంబంధించిన తగిన ఆధారాలు, ధ్రువపత్రాలను వెంటే ఉంచుకోవడం ఉత్తమమని,ఎన్నికల నియమావలిని అందరూ పాటిస్తూ వాహనాల తనిఖీలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఎస్పీ వెంట వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ రమాకాంత్, సిబ్బంది ఉన్నారు.

# సర్పంచ్ ఆరు వార్డులకు ఐదు నామినేషన్లు

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని గ్రామంలో పంచాయతీ ఎన్నికల్లో ఎన్నికల కార్యాలయంలో మొదటి రోజు ఆరు సర్పంచ్అ కు రు ,వార్డు సభ్యులు కునామినేషన్ లను వేశారని ఎన్నికల అధికారి తెలిపారు.




# పోస్టు కార్డులు, ఈ-మెయిల్స్ తో సమస్యలపై అధికారుల సంఘం ఉద్యమం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని నిరసిస్తూ గురువారం కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(సిఏంఓఏఐ) ఆధ్వర్యంలో పోస్టు కార్డులు, ఈ-మెయిల్స్ ఉద్యమం ప్రారంభించారు. తమ సమస్యలు విన్నవిస్తూ ముఖ్యమంత్రి కి ఈ రూపంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. గత సోమవారం నుంచి వారం రోజుల పాటు సింగరేణి వ్యాప్తంగా పలు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(సిఏంఓఏఐ) ఆధ్వర్యంలో అధికారులు రిలే నిరాహార దీక్షలు వాయిదా పడ్డ విషయం విదితమే. కాగా తాత్కాలికంగా రిలే నిరాహార దీక్షలు వాయిదా వేసి సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ తో చర్చలు జరిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టీ విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును కలిశారు. అధికారుల వేతనాల్లో భాగమైన 2022-23,2023-24 పి.ఆర్.పి. వెంటనే చెల్లించాలని, బకాయిల చెల్లింపు లో, జరుగుతున్న అసాధారణ ఆలస్యాన్ని నిరసిస్తూ ఇతర సమస్యలపై పోస్టు కార్డులు, ఈ-మెయిల్స్ ఉద్యమం ప్రారంభించారు. సెంట్రల్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, పెద్ది నర్సింహులు, పొనుగోటి శ్రీనివాస్,బి.మల్లేష్, కె.వెంకటేశ్వర్ రెడ్డి, పంతుల, సంజీవ్ లు, కె.మల్లేష్, పెరుమాళ్ళ శ్రీనివాస్, అంజయ్య,జక్కా రెడ్డి, శ్రీనివాస్, సిరికొండ వెంకటాచారి,నర్సి%శీ%హ్మ రావు, యస్.రమేష్, శివప్రసాద్,కోలా శ్రీనివాస్,మదన్ నాయక్, చిలుక శ్రీనివాస్ పోస్టు కార్డులు పంపించారు.

# గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు నామినేషన్లు షురూ

**సూర్య గంగాధర**

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గంగాధర మండలంలో గురువారం నుండి నామినేషన్ పక్రియ ప్రారంభం అయింది.మండలం లోని 33గ్రామపంచాయతీ లకు తొలి రోజు 29సర్పంచ్ అభ్యర్థి నామినేషన్లు, 32వార్డు సభ్యులుగా నామినేషన్ దాఖలు చేశారు. గ్రామాలలో ఎన్నికల వేడి మొదలైంది. ఒక్కసారి అవకాశం ఇవ్వాలంటూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం కొనసాగిస్తున్నారు.

# నామినేషన్ల ప్రక్రియను తనిఖీ చేసిన రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్..

**- వెధిర సెంటర్ ను పరిశీలించిన కలెక్టర్.**

**సూర్య రామడుగు**

పల్లెల్లో సర్పంచుల పదవి కోసం గురువారం నుండి నామినేషన్ల పర్వం మొదలైంది. రామడుగు మండల కేంద్రంతో పాటు గోపాల్రావుపేట గ్రామాలలో అధికారులు స్వీకరిస్తున్న సర్పంచి పదవి నామినేషన్ల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ కే చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వెదిరగ్రామంలో ఎన్నికల నామినేషన్ల కేంద్రమును జిల్లా కలెక్టర్ ప్రమేల సత్పత్తి ఆకస్మికంగా తనిఖీ చేసి అనంతరం దరఖాస్తు ఫారాలను సరైన ధ్రువపత్రాలతో తీసుకుంటున్నారా లేదా క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్నికల నియమావళి ప్రకారం సరైన సర్పంచ్ ఎన్నికల కోసం నిలబడే అభ్యర్థులు ధ్రువపత్రాలు సమర్పిస్తున్న ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో డిపిఓ జగదీశ్వర్ డిఎల్పిఓ హరికిషన్ ఎంపీడీవో రాజేశ్వరి తాసిల్దార్ రాజేశ్వరి ఎంపీ ఓ శ్రావణ్ కుమార్ ఎన్నికల గ్రామాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక మాఫియాకు కాంగ్రెస్ మద్దతు ఇవ్వడం దారుణం

**- బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్**

**సూర్య, హుజురాబాద్**

తమ స్వార్థం కోసం ఇసుక మాఫియా తనుగుల వద్ద ఉన్న చెక్ డ్యామ్ ను ధ్వంసం చేశారని బిఆర్ఎస్ ఆరోపిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇసుక మాఫియాకు మద్దతు ఇవ్వడం దారుణమని హుజురాబాద్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ అన్నారు. గురువారం హుజురాబాద్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చెక్ డ్యాములు, కాలువలు, చెరువులు నిర్మించి ప్రజలకు, రైతులకు ఉపయోగపడే పనులు జరిగాయని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇసుక మాఫియా రెచ్చిపోయి తమ స్వార్థం కోసం చెక్ డ్యామ్ ను కూల్చి వేశారని అన్నారు. ప్రజలకు, రైతులకు నష్టం కలిగిన విషయాన్ని మాజీ మంత్రి టి. హరీష్ రావు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తదితరులు ఆరోపిస్తే విచారణ జరిపి నిజానిజాలు తేల్చాల్సిన అధికార పార్టీ అడ్డగోలుగా ప్రజల పక్షాన నిలిచి పోరాటం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులపై అసత్య ఆరోపణలు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. నిజంగా రైతులపై, ప్రజలపై కాంగ్రెస్ పార్టీకి ప్రేమ ఉంటే చెక్ డ్యామ్ ధ్వంసం ఎలా జరిగిందో నిరూపణ చేయాలని, ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ అసమర్థతను ప్రశ్నిస్తున్న మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి లపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు అవాకులు, చివాకులు మాట్లాడుతున్నారని, ఇది విని ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. ప్రజల పక్షాన ప్రతిపక్షం పోరాటం చేస్తుంటే ఇసుక మాఫియాకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలవడం, వారికి మద్దతుగా మాట్లాడడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు రైతుల పక్షాన, ప్రజల పక్షాన ఉండాలని, ప్రజల ఆస్తులను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్క రమేష్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి. ఇమ్రాన్, నాయకులు పంజాల కుమారస్వామి, కొండ్ర నరేష్, అనిల్, పంజాల శ్రీధర్, ఎం. శ్రీనివాస్, సతీష్ గౌడ్, ఎర్ర రాజ్ కుమార్, తులసి లక్ష్మణమూర్తి, డిష్ రమేష్, దిల్ శ్రీనివాస్

# మీడియా సెంటర్ ను ప్రారంభించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లోని రూమ్ నెం.30లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ)ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి విధుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, సకాలంలో ప్రచార ప్రకటనలకు సంబంధించిన అనుమంతులు మంజూరు చేయాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను గమనిస్తూ ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

